Title code: AP TEL16425.

ప్రతి అక్షరం ప్రజాహితం

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం ఆదివారం 12-5-2024 సంపుటి :1 సంచిక :254 పేజీలు : 4 వెల : 5-00

## ప్రజల సమస్యలకు పోరాడుతా

- ఇకముందు కూడా ముందుండి నిలబడతా
- దేశాన్ని కాపాడాలంటే మోడీని గెలిపించాలి
- కరీంనగర్ ప్రచారంలో బండి సంజయ్ పిలుపు



2లో

## ఏపిలో కూటమి విజయం ఖాయం

తిరుపతిలో రోడ్‌షోలో నడ్డా వెల్లడి

రోడ్‌షోలో పాల్గొన్న లోకేశ్, నాగబాబు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బిజెపి నేత



2లో


## ప్రధాని నరేంద్ర మోదీ ముఖంలో భయం

ఓటమి భయంలో బిజెపి నేతలు

మీడియా సమావేశంలో మంత్రి పొన్నం

వివరాలు 2లో





# ఉద్యోగాలు కావాలంటే కూటమిని గెలిపించాలి

- అధికారంలోకి రాగాలనే మెగా డిఎస్సీపై తొలిసంతకం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై మలిసంతకం
- నంద్యాలలో ఆనాడు నన్ను క్రూరంగా అరెస్ట్ చేశారు
- నంద్యాల ప్రజాగళం ప్రచార సభలో చంద్రబాబు

నంద్యాల,మే11 ఆంధ్రప్రగతి

ఉద్యోగాలు కావాలంటే కూటమిని గెలిపించాలని తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. నంద్యాలలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే చేస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం అన్నారు. పింఛన్ తీసుకొచ్చిందే తెదేపా. రూ.200 పింఛన్‌ను రూ.2 వేలు చేశాం. దీన్ని రూ.4 వేలకు పెంచి ఏప్రిల్ నుంచే ఇస్తాంఅని అన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ అందజేస్తాం. మన భూమి పాసు పుస్తకంపై జగన్ ఫొటో ఎందుకు? దానిపై రాజముద్ర ఉండాలి.. సైకో ఫొటో కాదుని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ అనే వ్యక్తిని జగన్ పెడుతున్నారు. మనకు ఏ సమస్య ఉన్నా ఆ అధికారి వద్దకే వెళ్లాలి. మీ భూమి మీరు అమ్ముకోవడానికి



# రాష్ట్రం అంతటా 144 సెక్షన్ అమలు

**13న ఉదయం 7గంట నుంచి సాయంత్రి 6 వరకు పోలింగ్..**

- అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు
- స్థానికేతరులు ఆయా ప్రాంతాలను విడిచి వెళ్లాలి
- ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు
- ప్రధాన ఎన్నికల అధికారి మీనా వెల్లడి

అమరావతి,మే11ఆంధ్రప్రగతి

ఏపీలో సార్వత్రిక ఎన్నికలతో పాటు పార్లమెంట్‌కు మే 13న పోలింగ్ జరుగుతున్న క్రమంలో రాష్ట్రం అంతటా 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. పోలింగ్‌కు సంబంధించి ఎన్నికల కమిషన్ శనివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకే ముగిసిందని ప్రధాన ఎన్నికల అధికారి మీనా తెలిపారు. ఏపీలో అన్ని నియోజకవర్గాల్లో రాజకీయ ప్రచారం ముగిసిపోయిందన్నారు. 144 సెక్షన్ ఏపీ వ్యాప్తంగా అమలవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే 6 గంటల తర్వాత స్థానికేతర రాజకీయ నేతలు అంతా ఆయా నియోజ కవర్గాల్లో నుంచి వెళ్లిపోవాలని



ఆదేశించారు.అయితే పుణ్య క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు ఉన్న చోట

- మిగతా 2లో పేజిలో

# సొంతూరులో ఓటేద్దాం..చలో చలో

**● విజయవాడ బస్సుల కోసం కిటకిటలాడి బస్టాండ్లు**

- ఓటేసేందుకు బయలుదేరిన నగరవాసులు
- విజయవాడ హైవేపై వాహనాల రద్దీ
- భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలం



హైదరాబాద్,మే11ఆంధ్రప్రగతి

హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు, ఉపాధి కోసం వచ్చి స్థిరపడ్డవారు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం నుంచి మూడు రోజులు సెలవులు కావడంతో సొంతూళ్లకు వెళ్లారు. దీంతో విజయవాడ హైవే వాహనాలతో రద్దీగా మారింది. మే 13న పోలింగ్ కావడం, వరుసగా మూడు రోజులు సెలవులకారణంగా ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. వీకెండ్‌తో పాటు సోమవారం పోలింగ్ నేపథ్యంలో తెలుగు ప్రజలు పల్లెలకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుకుంటున్నారు. ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది.
ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు.

- మిగతా 2లో పేజిలో

## పదేళ్లలో స్వచ్ఛమైన పాలన ఇచ్చిన మోడీ



2లో

- ఒక్క అవినీతి మరకా లేని నిఖార్సయిన నేత
- బిజెపికి కాంగ్రెస్ నేత రాహుల్ పోటీయే కాదు
- వికారాబాద్ సభలో ప్రచారంలో పాల్గొన్న షా

# విశ్వసనీయతకు మీా బిడ్డ నిదర్శనం

హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జరగబోయే ఎన్నికలు.. కేవలం మూడు రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. జరగబోయే ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే జరుగుతున్న ఎన్నికలు కావు. ఈ జరగబోయే ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీా ఇంటింటి అభివృద్ధిని, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు ఈ ఎన్నికలు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. మళ్లీ ఇంటింటి అభివృద్ధి. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే... పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోటమే. ఇదే.. ఇదే.. చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. ఇదే సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోలకు అర్థం. ప్రతీ ఒక్కరూ కూడా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. పొరపాటును చంద్రబాబుకి ఓటేయడం అంటే.. కొండచిలువ నోట్లో తల పెట్టడమే అని గుర్తు పెట్టుకోవాలి. అందరికీ ఈ విషయాలు చెబుతూ.. నా మాటలపై ఆలోచన చేయండని జగన్ పిలుపునిచ్చారు. గత 59 నెలల మీా బిడ్డ పాలనలో గతంలో ఎప్పుడూ లేని విధంగా.. ఏకంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయిలు వివిధ పథకాలకు మీా బిడ్డ 130 సార్లు బటన్ నొక్కితే నేరుగా నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి, వాళ్ల చేతుల్లోకి జమ అవుతున్నాయి. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. మీా బిడ్డ బటన్‌నొక్కడం..నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లడం. మీా బిడ్డ రాక మునుపు, మీా బిడ్డ పాలనకు మునుపు ఈ విధంగా బటన్‌లు నొక్కడం, నేరుగా ఖాతాల్లోకి వెళ్లడం గతంలో ఎప్పుడైనా జరిగిందా? ఆలోచన చేయండి. ఏకంగా.. గతంలో ఎప్పుడూ చూడని విధంగా 2లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మీా బిడ్డ పాలనలోనే వచ్చాయి. దశాబ్దాలుగా ఉన్న ఉద్యోగాలు 4 లక్షలు. కేవలం 59 నెలల పాలనలోనే రెండు లక్షల ఉద్యోగాలిచ్చాం. గత చరిత్రలో ఇది ఎప్పుడూ జరగలేదని సగర్వంగా చెబుతున్నా. ఇందులో లక్షా 35 వేల మంది మన కళ్లముందు సచివాలయాల్లో కనిపిస్తున్నారు. ఇంతకుముందు అంతా ఎన్నికల మేనిఫెస్టో అంటే ఎన్నికలప్పుడు వస్తారు. రంగురంగుల కాగితాలతో, రంగురంగుల ఆశలకు అబద్దాలకు రెక్కలు కట్టి చెప్పేవారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే పరిస్థితి. కనీసం వెతికినా దొరికేది కాదు. ఆ సంప్రదాయాన్ని మార్చి, గతంలో ఎప్పుడూ చూడని విధంగా దేశంలోనూ ఎక్కడా చూడని విధంగా.. ఏకంగా 99? హామీలు నెరవేర్చి, ఆ మేనిఫెస్టోను నేరుగా నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాలకే పంపించి, మీా బిడ్డ పాలనలో ఇవన్నీ జరిగాయా? లేదా? మీారే టిక్కు పెట్టండి, మీా జగన్ ఇవన్నీ చేశాడు.. మీారే మీా బిడ్డకు ఆశీస్సులు ఇవ్వండి అంటూ మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకొచ్చింది మీా బిడ్డ పాలనలోనే. ఆలోచేన చేయండి.. ఇది మీా బిడ్డ పాలనలో కాదా?.ఇప్పుడు నేను గడగడా కొన్ని పథకాల పేర్లు మచ్చుకు చెబుతాను.. ఈ పథకాలన్నీ గతంలో ఎప్పుడైనా ఉన్నాయా? ఈ పథకాలన్నీ మీాకు అందాయా అని మీారే ఆలోచించండి. గవర్నమెంట్ బడి పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, ఇంగ్లీష్ మీాడియం నుంచి ఐబీ దాకా ప్రయాణం, టోఫెల్ క్లాసులు, బైలింగువల్ టెక్ట్స్ బుక్‌లు మన పిల్లల చేతుల్లోనే కనిపిస్తున్నాయి. బడులు తెరిచేసరికే విద్యాకానుక, బడుల్లో గోరుముద్ద, పిల్లల చదువులకు ఆ తల్లులను ప్రోత్సహిస్తూ చరిత్రలో ఎప్పుడూ జరగని రీతిలో ఓ అమ్మ ఒడి.. గతంలో ఉన్నాయా? గతంలో జరిగిందా?. పూర్తి ఫీజులతో...ఏ అక్కా...ఏ చె÷-లలెమ్మా తన పిల్లల చదువుల కోసం అప్పులపాలు అవ్వకూడదని, పెద్ద చదువుల కోసం పూర్తి ఫీజులతో ఒక జగనన్న విద్యాదీవెన, ఓ జగనన్న వసతి దీవెన.. ఇంజినీరింగ్, మెడిసిన్ చదువుతున్న వాళ్లు 93 శాతం ఫీజు రియంబర్స్‌మెంట్ పొందుతున్నది ఈ 59 నెలల



కాలంలోనే. ఇంటర్నేషనల్ యూనివర్సిటీలతో ఆన్‌లైన్ సర్టి÷డ్ కోర్సులను డిగ్రీ స్థాయిలో.. ఇలా చదువుల్లో మీా బిడ్డ తెచ్చిన విప్లవాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా? ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయండి. 15 ఏళ్ల తర్వాత.. ఐబీ సర్టిఫికెట్ పదో తరగతి పాసైతాడు. మరో మూడేళ్లకు డిగ్రీ చేసి.. అంతర్జాతీయ యూనివర్సిటీల నుంచి కోర్సులతో పట్టా పుచ్చుకుంటాడు. అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతూ.. ఉద్యోగాలకు అప్లికేషన్ పెట్టుకుంటే ఎలా ఉంటుంది. పేదల భవిష్యత్తు మారాలి.. అందుకు మీా బిడ్డ అడుగులు వేయడం ఎంత అవసరమో ఆలోచన చేయండి.

## ఉచితపథకాలపై సమగ్ర చర్చ జరగాలి

న్యూఢిల్లీ,మే10 రాజకీయ పార్టీల ఉచిత హామీలపై గతంలోనే సుప్రీంలో చర్చ జరిగింది. ఇది ఇసి పరిధిలోనే ఉండాలి. ఉచిత హామీలను ఇవ్వకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పరిధిలో ఉండాలి. ఒకవేళ ఉచిత పథకాలు ప్రకటిస్తే దానికి ఆర్థికంగా అమలుకు ఉండే అవకాశాలను ప్రతిపాదించాలి. అయితే ఇప్పుడు ఉచిత పథకాలే ప్రధాన ఆకర్శణగా మారాయి. ఒకరిని మించి ఒకరు పోటీపడి ఉచిత హామీలు ఇస్తున్నారు. కాంగ్రెస్ మహిళల ఖాతాల్లో లక్ష వేస్తామని అంటోంది. ఎపిలో జగన్ బటన్లు నొక్కాను కాబట్టి నాకే ఓటేయాలని అంటున్నారు. అంతకుమించి అన్నట్లు చంద్రబాబు పథకాలు ప్రకటించారు. ఇవన్నీ ఆర్థికంగా సాధ్యమా లేదా అన్నది ఆలోచించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఇలాంటి హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చింది. కెసిఆర్ కూడా ఉచిత పథకాలతో ఖజానా గుల్ల చేశారు. ఎపిలో జగన్ అప్పులకుప్ప చేశారు. మొత్తంగా ఉచితపథకాలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా కంట్రోల్ చేసేదెవర్న ప్రశ్న వేధిస్తోంది. ఇటీవల రాజకీయ పార్టీలు ఈ దురదృష్టకరమైన ధోరణిని ప్రముఖంగా ప్రస్తావిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలు ఇస్తామంటూ చేసే హామీలు, వాగ్దానాలనేవి తమ పరిధిలోకి రావంటూ ఇ.సి సుప్రీం కోర్టులో గతంలో తన వైఖరి స్పష్టం చేసింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి చేసే ఏ ప్రయత్నమైనా కూడా తమ అధికారాలను ఉల్లంఘించి వ్యవహరించడమే అవుతుందని పేర్కొంది.

## ఇసీ ఉత్తర్వులపై ఒకరోజు స్టే

నియమావళిని అతిక్రమించేలా వేడుకలు నిర్వహించవద్దని.. నేతల జోక్యం లేకుండా చూడాలని తేల్చిచెప్పింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ గురువారం రాత్రి ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ప్రధాన వ్యాజ్యాలపై కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించారు. ఈ నెల 13న పోలింగ్ తేదీ ముగిసే వరకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల సొమ్ము రూ.14,165 కోట్లను లబ్దిదారుల ఖాతాల్లో జమచేయకుండా నిలువరిస్తూ 9న ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని, అంతకు ముందు ఈసీ జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో పలువురు వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై గురువారం హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది.ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపించారు. పోలింగ్ ఈ నెల 13తో ముగుస్తుందని, ఆ తర్వాత రోజు రైతులకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను జమచేస్తే అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల పక్రియ (జూన్ 6) ముగిసే వరకు నిధులను జమచేయవద్దని గతంలో నిర్ణయం తీసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సమర్పించిన వివరాలను పరిశీలించాక పోలింగ్ ముగిసిన మరుసటి రోజు జమచేయవచ్చని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతీయకుండా, లబ్దిదారులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సొమ్మును జమచేసే విషయంలో రెండుమూడు రోజులు వేచిచూస్తే వచ్చే నష్టమేమిా లేదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు జూన్ 6 వరకు ఉన్నప్పటికీ.. ఓటింగ్ అయిన మరుసటి రోజే సొమ్ము జమకు అనుమతి ఇచ్చామన్నారు. వివిధ పథకాల కింద లబ్దిదారులకు రూ. 14,165 కోట్ల పంపిణీకి రాష్ట్రప్రభుత్వం అనుమతి కోరిందన్నారు.

ఎన్నికలకు ముందు అంత పెద్దమొత్తంలో సొమ్మును జమచేస్తే ఎన్నికల పక్రియపై ప్రభావం పడుతుందన్నారు. పథకాల సొమ్ము విడుదలకు కొందిమంది మాత్రమే హైకోర్టులో వ్యాజ్యాలు వేశారన్నారు. 13వ తేదీ లోపే నిధులను తమ ఖాతాల్లో జమచేయాలని కోరే హక్కు పిటిషనర్లకు లేదని వాదించారు.

మరోవైపు ఈసీ నిర్ణయాన్ని సవాలు చేస్తూ రాష్ట్రప్రభుత్వం వ్యాజ్యం దాఖలు చేయలేదని, లబ్దిదారులు కొందరు మాత్రమే వ్యాజ్యాలు వేశారని గుర్తుచేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కొత్త పథకాలతోపాటు అమల్లో ఉన్న పథకాలకూ వర్తిస్తుందని వివరించారు.

## రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ

హైదరాబాద్,మే10 తెలంగాణలో రేవంత్ సర్కార్ ఐదేళ్లు ఉంటుందని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. రేవంత్ సర్కార్‌ను ఎవరూ టచ్ చేయలేరని అన్నారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో మీాడియాతో మాట్లాడిన ఆయన.. రేవంత్ సర్కార్ ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదని చెప్పారు. దేశంలో తాము ఓట్లకోసం రాజకీయం చెయ్యబోమన్నారు. అంబానీ,ఆదానీలతో మోదీ దోస్తానా అందరికీ తెలుసు.. వాళ్ల ఫ్లైట్లలో ఎవరెవరు తిరిగారో ప్రజలకు తెలుసని అన్నారు. పబ్లిక్ సెక్టార్ లోని ఆస్తులను ఆదానీ, అంబానీలకు మోదీ కట్టబెట్టారని ఆరోపించారు. దేశంలోని సగం జనాభా ఆస్తులు వాళ్ల దగ్గరే ఉన్నాయని తెలిపారు. అంబానీ,అదానీ రాహుల్ కు డబ్బులు ఇస్తుంటే ఈడీ, సీబీఐ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. టెంపోల్లో డబ్బులు వస్తుంటే మీారేం ఏం చేస్తున్నారు.. దమ్ముంటే టెంపోలో డబ్బుపై విచారణకు ఆదేశించాలని ఖర్గే సవాల్ విసిరారు. తెలంగాణలో రైతు బంధు నిధులు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. మరో గ్యారంటీకి ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉందన్నారు. త్వరలోనే మరో గ్యారంటీ అమలు చేస్తామన్నారు. బీజేపీ హయాంలో రాష్ట్రానికి ఏం వచ్చాయి.

కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ కు మోదీ ఒక్క పెద్ద ఇన్వెస్ట్ మెంట్ ను కూడా తీసుకురా లేకపోయారని ధ్వజమెత్తారు. పాకిస్తాన్ కంటే వంద రెట్లు భారత్ బలమైనదన్నారు మల్లికార్జున ఖర్గే. నేతల వ్యక్తిగత అభిప్రాయాలతో పార్టీలకు సంబంధం లేదన్నారు. హస్తం శాశ్వతం..కమలం వాడిపోతుందని ఎద్దేవా చేశారు.

## ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసుల ఆంక్షలు

హైదరాబాద్,మే10 తెలంగాణలో ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ఆంక్షలు విధించారు. రోడ్లపై జనం ఎక్కువ మంది గుమిగూడటంపై ఆంక్షలు విధిస్తూ మూడు కమిషనరేట్లకు సంబంధించిన పోలీస్ కమిషనర్‌లు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 11న సాయంత్రం 6 గంటల నుంచి 14న ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు స్పష్టంచేశారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీాటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ప్రకటించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఐదుగురు అంతకుమించి గుమిగూడవద్దని పోలీసులు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లో ఉంటుందని తెలియజేశారు. ఏ లైసెన్సు కింద అనుమతి ఉన్నప్పటికీ మద్యం విక్రయాలపై ఆంక్షలు ఉంటాయని స్పష్టంచేశారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లు రెండు క్యూలైన్లలో నిలబడాలని.. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్‌లు ఉంటాయని పోలీసులు తెలిపారు. రెండు కంటే ఎక్కువ లైన్లలో ఉండటాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని చెప్పారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని పోలీస్ కమిషనర్‌లు హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదన్నారు. వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం నిషేధమని తెలిపారు.

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట


న్యూఢిల్లీ,మే10 లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజీవ్రాల్‌కు ఊరట లభించిందని చెప్పాలి. అయితే కవితకు మాత్రం బెయిల్ దక్కలేదు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కూడా కేజ్రీవాల్‌కు అనుమతిస్తూ సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో రౌస్ అవెన్యూ కోర్టు కేజీవ్రాల్ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయగా కేజీవ్రాల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది.

## మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం

**రేవంత్ సీఎంగా, భట్టి డిప్యూటీ సీఎంగా, మేం మంత్రులుగా కలిసి పనిచేస్తున్నాం. మేమంతా క్రికెట్ టీంలా పనిచేస్తున్నాం‘ అని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. శుక్రవారం మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ..** పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి పార్లమెంట్‌లో ఎక్కువ మంది ఎంపీలను సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని.. బిల్లుల మీాద కనీసం చర్చ కూడా చేయరన్నారు.

దేశాన్ని బనానా రిపబ్లిక్‌గా మార్చారన్నారు. మరొకసారి మోదీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా, నార్త్ కొరియా లాగా దేశం తయారవుతుందని వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోడీ హయాంలో పార్లమెంటులో ఒక్కటైనా చర్చ జరిగిందా అని ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. పార్లమెంట్ వ్యవస్థను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని ఆరోపించారు.


## మాచర్లలో భయాందోళనలు సృష్టించిన వైసీపీ



పల్నాడు జిల్లా: మాచర్లలో వైసీపీ పాలనలో ఐదేళ్లు అప్రజాస్వామిక పరిస్థితులతో ప్రజలు భయాం దోళ నలు చెందారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఈ ఎన్నికల్లో సీఎం జగన్ రెడ్డిపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చెప్పారు. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈరోజు మాచర్ల ప్రజాగళం సభకు రాలేకపోయానని తెలిపారు. ఈమేరకు మాచర్ల సభను ఉద్దేశించి చంద్ర బాబు వీడియో సందేశం విడుదల చేశారు.నియోజకవర్గంలో వైసీపీని చరమగీతం పాడాలనే కసి ప్రజల్లో ఉందని తెలిపారు. పల్నాడు ప్రజల త్యాగాలు తన మనస్సులో ఎప్పుడు మెదలుతూ ఉంటాయని చెప్పుకొచ్చారు. టీడీపీ కార్యకర్తలు చంద్రయ్య, జల్లయ్య వంటి వారి త్యాగాలు మర్చిపోనని అన్నారు.

## 28 వేల మొబైల్స్ బ్లాక్ చేయండి..

టెల్కోలకు డాట్ ఆదేశం




**దిల్లీ: సైబర్ నేరాలతో సంబంధం ఉన్న 28,200 మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయాలని టెలికాం కంపెనీలను డాట్ ఆదేశాలు జారీ చేసింది. అలాగే, 20 లక్షల మొబైల్ కనెక్షన్లను రీవెరిఫై చేయాలని సూచించింది.సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర హెూంశాఖ, డాట్, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన అనాలిసిస్‌లో వీటిని గుర్తించినట్లు డాట్ ఓ ప్రకటనలో తెలిపింది.“హెూంశాఖ, పోలీసులతో కలిసి చేపట్టిన అనాలసిస్‌లో 28,200 మొబైల్ హ్యాండ్ సెట్లను సైబర్ నేరగాళ్లు వినియోగించినట్లు తేలింది. అంతేకాదు ఈ ఫోన్లను వినియోగించి సుమారు 20 లక్షల మొబైల్ కనెక్షన్లను కూడా దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఈ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేయడంతో పాటు 20 లక్షల మొబైల్ కనెక్షన్లను రీ వెరిఫై చేయాలి” అని టెలికాం కంపెనీలకు డాట్ ఆదేశాలు జారీ చేసింది.టెలికాం మోసాలకు సంబంధించి రెండు నెలల క్రితం ఛక్షు పోర్టల్‌ను డాట్ ప్రారంభించింది.**

**ఈ పోర్టల్ ప్రారంభించాక ఫిషింగ్ ఎస్సెమ్మెస్ లు పంపిస్తున్న 52 సంస్థలను బ్లాక్ చేసింది. 348 మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసింది. 10,834 అనుమానాస్పద మొబైల్ నంబర్లను రీవెరిఫై చేయాలని ఆదేశించింది. ఇదికాకుండా మొబైల్ డివైజ్‌లకు సంబంధించి 1.58 లక్షల ఐఎంఈఐ నంబర్లను డాట్ బ్లాక్ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు 1.66 కోట్ల మొబైల్ కనెక్షన్లను రద్దు చేసింది.**

# ముస్లింలకు మంచి చేసే వైసీపీని గెలిపిద్దాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 11:
ఓ ముస్లిం సమాజమా మేలుకో మేలుకో.. ముస్లింలకు మంచి చేసిన, మంచి చేస్తున్న జగన్ మోహన్ రెడ్డిని వైఎస్సార్సీపీని ఎన్నికల్లో గెలిపిద్దామని, ఓట్లు వేద్దామని నంద్యాల పట్టణంలో ఉలేమాల సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయాన్ని ప్రకటించారు. శనివారం నంద్యాల పట్టణంలో ఉలేమాల సమావేశం నిర్వహించి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించి నిర్ణయాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో సీఎంగా జగన్ మోహన్ రెడ్డి, నంద్యాలలో ఎమ్మెల్యేగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి ప్రత్యేకంగా సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు.




ఈ సందర్భంగా ఉలేమాలు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ముస్లిం సమాజం ఎవరికి ఓటు వేయాలా? ఎవరు ముస్లింల శేయస్సుకు పాటుపడుతున్నారు? ఎవరు ముస్లింలను మోసం చేస్తున్నారు? అనే ప్రధాన అంశాలను చర్చించి ఉలమాలు అందరు ఏకగ్రీవంగా తమ నిర్ణయాన్ని ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఒక్క నిమిషం కూడా ముస్లిం సమాజం గురించి ఆలోచించకుండా బీజేపీతో కలిసి, ఎన్డీఏ కూటమిలో చేరి ముస్లింలకు ఉన్న 4శాతం రిజర్వేషన్లను తీసువేసేందుకు సిద్ధం అవుతున్నారన్నారు. బీజేపీ నరేంద్రమోడి, అమీత్ షా, 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి వస్తే ముస్లింలకు కల్పించిన 4శాతం రిజర్వేషన తీసివేస్తామని చెప్పడం జరిగిందని, వీరితో చేతులు కలిపిన చంద్రబాబు ముస్లిం సమాజానికి విఘాతం కల్గించే నిర్ణయాలకు మద్దతు పలుకడం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పించారని, తద్వారా తమ పిల్లల భవిషత్తు బాగుపడిందన్నారు. నేడు ఎన్డీఏ కూటమి చంద్రబాబు రిజర్వేషన్లు తీసివేస్తామని చెప్పడం వల్ల ముస్లిం సమాజానికి తీరని నష్టం కలుగుతుందని ఆవేదనవ్యక్తం చేశారు. అయితే అనే బహిరంగ సభల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముస్లింల పక్షాన నిలుస్తూ ఎవ్వరు వచ్చినా, ఏమి చెప్పినా ఎన్డీఏ ప్రకటించినా 4శాతం రిజర్వేషన్లు తీసివేసే ప్రయత్నాలను అడ్డుకుంటానని, ముస్లింల వైపు ఉంటానని స్పష్టం చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాబట్టి ముస్లింలకు సంక్షేమం కోసం మంచి చేసేందుకు ఉన్న జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకోవడానికి, రాష్ట్రంలో ఉన్న ముస్లిం సమాజం అందరు మేలుకొని ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఉలేమాలు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవికి మద్దతు తెలిపిన... ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 11:
స్నేహానికి కన్న మిన్నలోకాన లేదురా... కడదాక నిను వీడిపోదురా...దోస్త్ మేరా దోస్త్ తూహీ మేరా జాన్...వాస్తవంరా దోస్త్ నీవే నాప్రాణం అంటూ సీనిగేయ రచయితలు స్నేహానికి భాష్య చెప్పారు. స్నేహానికి ఉన్న గొప్పతనం ఎలా చెప్పినా, ఎప్పుడు చెప్పినా ఎన్ని విధాలుగా చెప్పినా తక్కువే స్నేహం అంటే ఇలా ఉండాలి, అలా ఉండాలని చెప్పేందుకు ఉదాహర అక్కరలేని మరుపురాని స్నేహానికి మరిచిపోని అనుభంధానికి నిలివెత్తు రూపం ఈ నిజమైన స్నేహితులు శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఐకాన్స్టార్ అల్లు అర్జున్...నిజమైన స్నేహానిక అర్థం చెప్పిన సినీహీరో అల్లు అర్జున్ 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సినీ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన స్నేహితుడు నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు శనివారం నంద్యాలకు వచ్చారు. నంద్యాలకు చేరుకున్న అల్లుఅర్జున్ కు శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి అభిమానులు, అల్లు అర్జున్ అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని గజమాలతో అపూర్వస్వాగతం పలికారు. అక్కడ నుండి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్ దంపతులు శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి గృహానికి వచ్చారు. వీరికి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి రెడ్డి, నాగని రవిసింగారెడ్డి, శిల్పారెడ్డి, ధరణిరెడ్డిలు ఆత్మీయ స్వాగతం పలికారు. అక్కడ నుండి శిల్పా రవిరెడ్డి అభిమానులకు, అల్లు అర్జున్ అభిమానులకు అభివాదం చేశారు. తన మిత్రుడు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అల్లు అర్జున్ మాట్లాడుతూ. శిల్పా రవి నాకు రాజకీయాల్లోకి రాక మందు నుండి గత 14 సంవత్సరాలుగా మంచి స్నేహితుడు... రాజకీయాల్లోకి రాక ముందు ఆయనతో వారానికి, పదిరోజులకు కలిసేవాన్ని అయితే రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత గత 5సంవత్సరాలుగా కలవడం తగ్గిపోయింది. కారణం ఏంటంటే... శిల్పా రవి రెడ్డి ప్రజలకోసం ఎంతో కష్టపడుతున్నాడని అర్థం అయ్యిందన్నారు. తాను



పడుతున్న కష్టాన్ని గ్రహించి మంచి చేస్తున్న మిత్రుడికి మద్దతు తెలియజేయడానికి నంద్యాలకు రావడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో శిల్పా రవి రెడ్డి విజయం సాధించినపుడు ట్వీట్ చేశానని, అభినందించానని, ఇది తనకు సంతృప్తిని ఇవ్వలేదని.. అందుకే ప్రత్యక్ష్యంగా తన సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు రావడం జరిగిందన్నారు. శిల్పారవిరెడ్డి ఎక్కడ ఉన్నా తన ప్రాణం అంతా నంద్యాలలోనే ఉంటుందని, తాను కష్టపడే విధానం తనకు ఎంతగానో నచ్చిందని ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని, రాజకీయ ప్రస్థానంలో అనేక ఉన్నత స్థానాలను అధిష్టించాలని, తాను చూసి సంతోషించాలని ఆకాంక్షించారు.
శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ... అల్లుఅర్జున్ పుష్పా-2 సినిమా షూటింగ్ లతో ఎంతో బిజీగా ఉండే వారని, ప్రత్యేకంగా తన కోసం మిత్రున్ని భలపరచాలని, తన సంపూర్ణ మద్దతు తెలియజేయడానికి దాదాపు 600 కిలోమీటర్లు ప్రయాణం చేసి రావడం మరచి పోలేనటువంటి ఘటం అన్నారు. అల్లుఅర్జున్ తో కలిసినపుడు ఎప్పుడూ..సామాజిక సేవ గురించి మాట్లాడుతూ ప్రజలకు ఏవిధంగా మంచి చేయవచ్చు అని చర్చించుకొనేవారమన్నారు. సినీహీరో అయినా సరే ప్రజలకు మంచి చేయాలని, మనతోపాటు పది మందిని అభివృద్ధిలోకి తీసుకురావాలి, సాయం అందించాలి, తనతోపాటు తనతోటి మిత్రులు అందరు తనలాగే ఉండాలని మంచి ఆలోచనగలిగిన వ్యక్తి అని ప్రశంసలు కురిపించారు. అల్లుఅర్జున్ తో తనకు దాదాపు
12 సంత్సరాల అనుబంధం ఉందని, కలసి తిరిగేవారమని, తాను రాజకీయాల్లో లేకపోయినా సరే రాజకీయాల్లో ఎలా ధైర్యంగా ముందుకు వెళ్లాలన్న విషయాలను చెబుతూ వెన్నుతట్టి ప్రోత్సహించేవారని తెలిపారు. అలాగే ప్రజలకు ఏవిధంగా మంచి చేయాలనే ఆలోచన కలిగిన వ్యక్తి అన్నారు. తనకోసం తన విజయాన్ని కాంక్షించి మద్దతు తెలిపిన తన మిత్రుడు అల్లుఅర్జున్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవికి మద్దతు తెలిపిన అల్లు అర్జున్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 11: నంద్యాల పట్టణంలో అల్లు అర్జున్ సందడి చేశారు స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద అల్లు అర్జున్ అభిమానులు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అల్లు అర్జున్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసానికి ర్యాలీగా చేరుకుని ఎమ్మెల్యే రవి నివాసంలో సేద తీరారు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ అభిమానులు నంద్యాల ఎమ్మెల్యే నివాసానికి భారీగా చేరుకున్నారు. ఎమ్మెల్యే నివాసం వద్ద అల్లు అర్జున్ అభిమానులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు హంగామా చేశారు. ఈ సందర్భంగాస్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ.. శిల్పా రవి నాకు మంచి మిత్రుడు నాకు పార్టీలతో సంబంధం లేదని కేవలం తనతో ఉన్న వ్యక్తిగత స్నేహంతోనే నేను నంద్యాలకు రావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవి వద్దన్నా కూడా నేనే తనను అభినందించడానికి మరియు విషెస్ చెప్పడానికి నంద్యాల వచ్చానని అతనితో నాకున్న, నా కుటుంబానికి ఉన్న అనుబంధమే నన్ను నంద్యాలకు వచ్చేలా చేసిందన్నారు. శిల్పా రవి మంచి మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. రవికి మాటిచ్చాను శిల్పా రవికున్న మంచి మనస్తత్వమే నన్ను ఇంత దూరం దూరం వచ్చేలా చేసింది అని అల్లు అర్జున్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు జగదీశ్వర్ రెడ్డి ఆదిరెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు రత్నబాబు చౌదరి వైసిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అల్లు అర్జున్ రాక సందర్భంగా నంద్యాల పురవీధులు మొత్తం శిల్ప రవి కిషోర్ రెడ్డి కార్యకర్తలు అభిమానులతో మరియు అల్లు అర్జున్ అభిమానలతో నిండిపోయింది. ముఖ్యంగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇంటి ప్రాంగణం జన సంద్రాన్ని తలపించింది.

## మద్యం దుకాణాలు సీజ్



ఆంధ్ర ప్రగతి మహానంది మే 11: మద్యం దుకాణాలను సీజ్ చేసినట్లు ఎస్ ఈ బి సీఐ విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు సోమవారం జరగనున్న అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మహానంది బండి ఆత్మకూరు గడివేముల పాణ్యం మండలాల్లోని దుకాణాలతో పాటు నంద్యాల పట్టణంలో పద్యం దుకాణాలు కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. బార్లు కూడా సీజ్ చేశామని తెలిపారు. ఎన్నికలు పూర్తి అయిన అనంతరం సోమవారం రాత్రి 7 గంటలకు మద్యం దుకాణాలు మరియు బార్లు తెరుస్తారని సీఐ విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు.

## అటవీ శాఖ అధికారుల అదుపులో ఐదుగురు అనుమానితులు



ఆంధ్ర ప్రగతి మహానంది మే11: మహానంది మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో బుధవారం అనుమానంగా అడవిలో సంచరిస్తున్న కొందరు అనుమానితులను అధికారులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం. గత నాలుగు రోజులుగా వారిని విచారిస్తూ, ఈ రోజు ఉదయం వారిని అటవీ శాఖ వారి వాహనంలో నంద్యాలకు తీసుకొని వెళ్తుండగా, మహానంది టోల్ గేట్ వద్ద బాధితుల కోసం వారి
బంధువర్గం, సురేష్ అనే ఇంకో అనుమనితున్ని రెండు లక్షలు లంచం తీసుకొని తప్పించారని, అందుకే ఆ వ్యక్తి జీపులో లేడని ఆరోపిస్తూ వాహనాన్ని అటకాయించారు. అధికారులు మాత్రం మా మీద నిందలు మోపుతున్నారని అంటున్నారు. నిజ నిజాలు ఉన్నత అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని బాధితుల బంధువులు కోరుతున్నారు.

# ప్రజా గళం బహిరంగ సభకు భారీగా జన సేన నాయకులు

**-పవన్ కళ్యాణ్ జిందాబాద్ అంటూ నినాదాలు.**

**-రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్ర బాబు ను చూడాలి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 11:
నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజా గళం బహిరంగ సభకు జనసేన నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు.నంద్యాల పట్టణం రాజ్ థియేటర్ సమీపంలో పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి,ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.ఎం.డి.ఫరూక్ ఆద్వర్యంలో ప్రజా గళం బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జన సేన నాయకులు రాచమడుగు చందు,సుందర్,గురు ఆద్వర్యంలో జనసేన కార్యకర్తలు పట్ట పుర వీధుల గుండా పవన్ కళ్యాణ్ జిందా బాద్,రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశామని అన్నారు.పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జన సేన సైనికులు పొత్తు కుదిరినప్పటి నుంచి పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో ప్రచారంలో చురుకుగా పాల్గొన్నామని అన్నారు.ఎన్నికల ప్రచారంలో చివరి రోజు కావడంతో బహిరంగ సభకు నారా చంద్రబాబు నాయుడు రావడం,ఆయన రాష్ట్ర భవిషత్తు,అభివృద్ధి పై చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుందని అన్నారు.బాబు,పవన్ కళ్యాణ్ లతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఉద్యోగాలు రావాలంటే బాబు రావాలని అన్నారు.ప్రతి ఒక్కరూ నంద్యాలలో తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



# ఎన్నికల నిర్వహణలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలి.

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 11:ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు కోరారు.శనివారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు చివరి 48 గంటల ప్రోటోకాల్ పై జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ మెటీరియల్ పోలింగ్ కేంద్రాలకు చేరవేయడం... పోలింగ్ పిదప తిరిగి ఆర్జియం, శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచేంతవరకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేసామన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల వెలుపలే ఏజెంట్లు కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలే తప్ప ఎలాంటి జెండాలు, బ్యానర్లు, ప్రచారానికి సంబంధించి ఐటమ్స్ ఏవి ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పోటీ చేసే అభ్యర్థులకు ఒక వాహనము, ఎలక్షన్ ఏజెంట్లకు ఒక వాహనం, అసెంబ్లీ సెగ్మెంట్లకు ఒక వాహనం చొప్పున మూడు వాహనాలనే అనుమతిస్తామన్నారు.జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పెద్దఎత్తున పోలీస్ సిబ్బందిని నియమించామని... ఎలాంటి గొడవలకు అవకాశం ఇవ్వకుండా పండుగ వాతావరణంలో జరుపుకునేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీఏపీఎఫ్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. కొన్ని ప్రదేశాల్లో ఇరు పార్టీలకు చెందిన వర్గీయులు అడ్డా చేసుకొని కూర్చొని అనవసర గొడవలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. నియోజకవర్గ ఓటర్ మినహా ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉంటే బయటికి పంపిస్తామన్నారు. అలాగే మ్యారేజ్ ఫంక్షన్ హాల్, కమ్యూనిటీ హాల్, ల్యాడ్జియంగ్ లాంటి వాటిని కూడా ట్యాప్ చేయడం జరుగుతుందన్నారు.



# ఓటర్లు చైతన్యం కావాలి

## ఓటేసేందుకు ముందుకు రావాలి

హైదరాబాద్,మే11: ఓటర్లలో చైతన్యం రావాలి. ఓటేసేందుకు ముందుకు రావాలి. మనం వేసే ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడుతాయని గుర్తించాలి. ప్రతి ఎన్నికల్లోనూ నిరాశా నిస్పృహలు కానవస్తున్నాయి. ఓటర్లలో ఇంకా చైతన్యం రావడం లేదు. ముఖ్యంగా ఉద్యోగులు ఇళ్లు వీడడం లేదు. సెలవు ఇచ్చినా ఇంటికే పరిమితం అవుతున్నారు. ఓటు అన్నది ప్రభుత్వాల ఏర్పాటులో కీలకం అన్నది గుర్తించడం లేదు. ఎవరికి వారు తమకెందుకులే అన్న చందంగా ఉండడంతో ఓటింగ్ శాతం తగ్గిపోతోంది. నిజానికి ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ పరిస్థితి మారడం లేదు. ఓటు వేయకుంటే సంక్షేమ, అభివృద్ధి పథకాలను కట్ చేయాలి. అలాగే ప్రభుత్వ సేవలు అందకుండా చేయాలి. అప్పుడే ప్రజలు ఓటు కోసం వస్తారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితి, పట్టణ ప్రాంతాలలో మంచినీటి సమస్య తదితర అంశాలపై అధికార బిజెపి పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రధానంగా గ్యాస్ సిలిండర్ ధరల పెరుగుదల ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపనుంది. పాత పెన్షన్ పథకం అమలు చేయకపోవడంతో బిజెపిపై ప్రభుత్వ ఉద్యోగులు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారు. ముస్లిం రిజర్వేషన్ల ఎత్తివేత వల్ల ముస్లింలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతున్నారని, కర్నాటకలో ఇదే జరిగిందని కూడా భావిస్తున్నారు. నిజానికి బిజెపి పాలన దేశంలో ఏమంత గొప్పగా లేదు. డబుల్ ఇంజిన్ ఉన్న రాష్ట్రాల్లోనూ పెద్దగా గొప్పగా లేదు. ఈ క్రమంలో బిజెపికి ఓటేయాల్సిన అవసరం ఉందని ప్రజలు గుర్తిస్తారా అన్నది చూడాలి.

# ఇహసుఖాలపై ఆపేక్ష వీడాలి

విజయవాడ,మే11(పవిత్ర పుణ్యక్షేత్రం కాశీకి వెళితే...కాయో పండో వదిలేయాలి అని పెద్దలు అంటారు... అందులో మర్మమే మిటి...? అసలు శాస్త్రంలో ఎక్కడ కూడా.. కాశీకి వెళితే కాయో, పండో వదిలేయాలని చెప్పలేదు..శాస్త్రం చెప్పిన విషయాన్ని.. కొందరు తెలిసీ తెలియని విషయ పరిజ్ఞానంతో కొంచం వాళ్లకు అనుకూలంగా మార్చు కున్నారు. కాశీ క్షేత్రం విషయంలో శాస్త్రము చెప్తున్నది ఏమిటి అంటే... కాశీ వెళ్లి గంగలో స్నానం చేసి 'కాయా పేక్ష మరియు ఫలా పేక్ష' నుగంగలో వదిలి,ఆ విశ్వనాథ దర్శనం చేసుకొని ఎవరి ఇళ్ళకు వాళ్ళు తిరిగి వెళ్ళాలి అని. ఇక్కడ...కాయాపేక్షా, ఫలాపేక్షఅన్నారు... అంటే...ఈ కాయము పై అంటే శరీరము పై అపేక్ష అని.. ,ఫలాపేక్షా అంటే కర్మ ఫలముపై అపేక్ష అని మాత్రమే. పూర్తిగా వదులు కొని...కేవలం నిజమైన భక్తితో ఆ ఈశ్వర చింతన కలిగి ఉండమని పెద్దలు చెప్పారు. కాలక్రమేణా... అదికాస్తా కాయ, పండుగా మారి పోయింది. అంతే కానీ... కాశీ వెళ్లి ఇష్టమైన కాయగూరలు,తిండి పదార్థాలు గంగ లో వదిలేస్తే...మనకు వచ్చు భక్తి కానీ,అందులో నిజమైనపుణ్యం ఏం ఉంటుంది. కనుక...శాస్త్రం నిజంగా ఎలా చెప్తుందో అర్థం చేసుకొని... ఆ క్షేత్ర దర్శనము, ఆ సంప్రదాయం పాటిస్తే..నిజమైన ఆధ్యాత్మిక చైతన్యం వస్తుంది...అంతే కాని మామిడి పండుని, వంకాయని గంగలో వదిలేస్తే వచ్చే ఉపయోగం ఏమి ఉండదు. కనుక...ఈసారి మీరు కాశీ వెళితే...మనకి శత్రువులు అయిన ఈ శరీరం పై ఎక్కువ ప్రేమని, మనం చేసే కర్మల మీద లేనిపోని కర్మఫలం అపేక్షని మాత్రమే వదులుకొని...ఆ విశ్వనాథ దర్శనం చేసి, నిజమైన ఆధ్యాత్మిక జ్ఞానం కలగాలి అని ప్రార్థించాలని మాత్రమే ఇలా చెప్పారు.

# ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో రూ. 15 కోట్లకు టోకరా

హైదరాబాద్,మే11 ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో రూ. 15 కోట్ల మేర కాజేసిన మోసగాడిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. ఏపీలోని చిత్తూరు రేణిగుంటకు చెందిన ఒబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డి మాదాపూర్‌లో ఉంటున్నాడు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామ పరిధిలో 200 ఎకరాల్లో ఓ వెంచర్‌ను ఏర్పాటు చేశామని ప్రచారం చేసుకున్నాడు. అనుమతి లేకుండా లేఔట్‌లు వేసి, ప్రీ లాంచ్ పేరుతో విక్రయాలు ప్రారంభించాడు.


ఈ వెంచర్‌కు సమీపంలోనే ఐటీ కారిడార్, రీజనల్ రింగ్ రోడ్ వస్తున్నాయని, ఫలితంగా భూమిరేట్లు పెరుగుతాయని ప్రచారం చేసుకున్నాడు. అంతేకాకుండా తమ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారికి నెలనెలా వడ్డీ చెల్లిస్తామని కొంతమంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు తిరిగి అమ్మాలనుకుంటే చదరపు గజానికి రూ.10 వేల చొప్పున చెల్లిస్తానని కూడా నమ్మబలికాడు.

ఇతను మరో ప్రాపర్టీస్ ఎండీ వీబీ గుప్తా, ఇతర మార్కెటింగ్ ఏజెంట్లతో కలిసి దాదాపు 50మందిని మోసం చేసి రూ.15 కోట్లు వసూలు చేశాడు. గడిచిన మూడేళ్లుగా వెంచర్‌లో అమ్మకాలు చేసినప్పటికీ ఎవరికీ డబ్బు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు.

# ఎన్నికల సంఘం నిబంధనలను పాటించండి.

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 11:
పోలింగ్‌కు ముందు 48 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు కీలకమైన సమయమని పోలింగ్ ఏర్పాట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ పోలింగ్ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నోడల్ అధికారులు పర్యవేక్షించుకోవాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ఎఫ్ఎస్,టి వివిస్టి బృందాలు చురుకుగా పనిచేసి నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రాత్రివేళల్లో ప్రత్యేక నిఘా



పెట్టి, సి-విజిల్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. పోలిం గ్ కేంద్రాల సమీప ప్రాంతాల్లో రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ పర్సంటేజ్ ను కలెక్ట్ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమ్యూనికేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

నందికొట్కూరు, ఆత్మకూరు నియోజకవర్గాలలో మోడల్ పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని స్వీప్ నోడల్ అధికారిని ఆదేశించారు.

# ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 11 : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన ఓటర్ల ప్రతిజ్ఞ కరపత్రం,ఓటు విలువ తెలిసే కరపత్రాలను నంద్యాల పట్టణంలో నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ప్రజలకు పంపిణీ చేస్తూ ఓటు హక్కు పై అవగాహన కలిగించారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల, సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని మనం గర్వంగా చెప్పు కోవాలి. ప్రజాస్వామ్య వ్యవ స్థకు మూల కారణం ఓట్లు వెయ్య డం వల్ల ప్రజాస్వామ్యం ఏర్పడు తుంది. ఓటర్ల లో చైతన్యం తీసుకురావడం అందరు ఓటు హక్కును వినియోగిం చుకునేలా చెయ్యడం ప్రతి ఒక్కరి బాధ్యత. దేశంలోను రాష్ట్రాలలో, జిల్లాల లో, మండల, గ్రామాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచె విధంగా అవగాహణ కల్పించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు స్వచ్ఛం దంగా వినియోగించుకుంటూ ప్రతి ఒక్కరిని ఓటు వేసె విధంగా చైతన్య పరచవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి, నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.



# పోలింగ్ ముగింపుకు 48 గంటల ముందు నిశ్శబ్ద సమయం పాటించాలి

**-జిల్లాలో 144 సిఆర్.పి.సి సెక్షన్ అమలు.**

**-జిల్లాలో 11వతేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వతేదీ సాయత్రం 6 గంటల వరకు అమలు.**

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి. డా.కె.శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే,11:
పోలింగ్ ముగింపుకు 48 గంటలు ముందు నిశ్శబ్ద సమయం పాటించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె .శ్రీనివాసులు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించడం జరిగిందని, ఈ సెక్షన్ మే 11 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఐదు మంది వ్యక్తులకు మించి ఒకే చోట గుమికూడరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే నేటి సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ పోలింగ్ సమయం ముగిసే వరకు మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు రెస్టారెంట్లతో సహా దుకాణాలు మూసివేయాలని కలెక్టర్ తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి సైలెన్స్ పీరియడ్ ను పాటించాలని కలెక్టర్ తెలిపారు.. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు బహిరంగ సభలు, రోడ్ షోలలో పాల్గొనకూడదని, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిలిపివేయాలని కలెక్టర్ స్పష్టం చేసారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన ఎడల ఆర్.పి. యాక్ట్ 1951 ప్రకారం చర్యలు తీసుకోబడునని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

